


KBN COLLEGE Red Ribbon Club and NSS Units organised Climate Action Awareness Programme in association with Indian Red Cross Society on 30.10.2024 at 11.00 A.M. at Vivekananda Seminar Hall. Sri.A.K.Parida,IAS, A.P.General Secretary & CEO of Indian Red Cross Society is the Chief Guest and Sri B.V.S.Kumar, State Co-ordinator, Indian Red Cross Society is the Distinguished Guest on this occasion. Dr.V.Narayana Rao, Administrative Officer, S.K.P.V.V. Group of Insititutions in his message stated that every one should commit for protecting the Globe particularly students should take oath for protecting the Environment for the pollutions. Distinguished Guest Sri B.V.S.Kumar stated that Red Cross society is doing excellent service to the society during natural calamities, in blood donation and conducting awareness programme on the Environmental Protection. Chief Guest Sri A.K.Parida, IAS in his message stated that today(30.10.2024) is the death anniversary of Red Cross Founder Sir Henry Dunant and he is one of eminent person who contributed his entire property and life for the society particularly the poor, refugees and war refugees. He also stated that now-a-days the third world war is nothing but it is in the form of Environment problem. So everyone should commit for the protection of Environment. NSS Programme Officer Ms.Kalma Begum, NSS member Sri M.Santhi Babu, Red Ribbon Club incharge Sri N.Samba Siva Rao and other faculty members also present in the programme along with the students.

PHOTOS



Dr.V.Narayana Rao Garu, A.O. S.K.P.V.V. Group of Institutions addressing the students




Sri B.V.S. Kumar Garu, Co-ordinator,
Indian Red Cross Society,A.P., addressing the students



Sri A.K.Parida IAS, A.P.General Secretary & CEO,
Indian Red Cross Society, A.P., addressing the students





ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

## సామాజిక సేవల్లో రెడ్‌క్రాస్ అగ్రగామి : సిఇఒ ఫరీడా

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** సమాజంలో అత్యవసర సమయాల్లో సేవలందించే సంస్థల్లో రెడ్‌క్రాస్ అగ్రగామి సంస్థగా కొనసాగుతుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీఈవో ఏకే ఫరిడా అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల, రెడక్రాస్ సోసైటీ సంయుక్త ఆధ్వర్యంలో క్లైమెట్ ఎక్షన్ అవగాహనా కార్యక్రమం ఆ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఏకే ఫరిడా మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఒక అంతర్జాతీయ మానవతా ఉద్యమమన్నారు. 1859 జూన్ 24న జీన్ హెన్రీ డ్యూనంట్ రెడ్‌క్రాస్‌ను స్థాపించారన్నారు. తొలి రోజుల్లో కేవలం యుద్దాల్లో గాయపడిన సైనికులకు సేవలందించేందుకు ఈ సంస్థ పాటుపడిందన్నారు. విద్యార్థులను చైతన్యవంతం చేసి తద్వారా ప్రపంచాన్ని అవగాహన పరిచే దిశగా పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తొలుత రెడ్‌క్రాస్ సోసైటీ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో సోసైటీ స్టేట్ కో-ఆర్డినేటర్ బీవీఎస్ కుమార్, హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ. నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కష్ణవేణి తదితరులు ప్రసంగించారు. పీవోలు ఎన్. సాంబశివరావు, కల్మాబేగం, శ్రీనివాస్ తదితరులు నిర్వహించారు.

Date: 2024-10-31, Edition:NTR, Pg.No: 4
Source: https://epaper.prajasakti.com

ఈనాడు
epaper.eenadu.net

## సామాజిక సేవే రెడ్‌క్రాస్ సంస్థ లక్ష్యం


మాట్లాడుతున్న ఫరిడా, వేదికపై ఏవో నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** సమాజంలో అత్యవసర సమయాల్లో సేవలు అందించే సంస్థలో రెడ్‌క్రాస్ ముందుంటుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫరిడా అన్నారు. కొత్తపేట, కేబీఎన్ కళాశాల, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్ వర్ధంతి సందర్భంగా క్లైమెట్ ఎక్షన్ అవగాహనా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . రెడ్‌క్రాస్ ఒక అంతర్జాతీయ మానవతా ఉద్యమం అని పేర్కొన్నారు. 1859 జూన్ 24న జీన్ హెన్నీ డ్యూనంట్ రెడ్‌క్రాస్ సంస్థను స్థాపించారని అన్నారు. తొలి రోజుల్లో యుద్ధాల్లో గాయపడిన సైనికులకు సేవలు అందించేందుకు ఈ సంస్థ దోహదపడిందని చెప్పారు. విద్యార్థులను చైతన్యవంతం చేసి, తద్వారా ప్రపంచాన్ని అవగాహన పరిచే దిశగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బీవీఎస్.కుమార్, హిందూ హైస్కూల్స్ కమిటీ ఏవో వి.నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి, పీవోలు సాంబశివరావు, కల్మాబేగం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

Date : 31/10/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

సాక్షి

## సామాజిక సేవల్లో రెడ్‌క్రాస్ అగ్రగామి


మాట్లాడుతున్న ఏకే ఫరిడా

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):సమాజంలో అత్యవసర సమయాల్లో సేవలందించే సంస్థల్లో రెడ్‌క్రాస్ అగ్రగామి సంస్థగా కొనసాగుతుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీఈవో ఏకే ఫరిడా అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల, రెడక్రాస్ సోసైటీ సంయుక్త ఆధ్వర్యంలో క్లెమైట్ యాక్షన్ అవగాహన కార్యక్రమం ఆ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఏకే ఫరిడా మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఒక అంతర్జాతీయ మానవతా ఉద్యమమన్నారు. 1859 జూన్ 24న జీన్ హెన్రీ డ్యూనంట్ రెడ్‌క్రాస్‌ను స్థాపించారన్నారు. తొలి రోజుల్లో కేవలం యుద్ధాల్లో గాయపడిన సైనికులకు సేవలందించేందుకు ఈ సంస్థ పాటుపడేందన్నారు. అనంతరం కాలంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపుగా అన్ని దేశాలకు వ్యాప్తి చెందిందన్నారు. ప్రధానంగా మారుతున్న పర్యావరణ పరిస్థితులపై ప్రజలను చైతన్యవంతం చేయటానికి రెడ్‌క్రాస్ సోసైటీ పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. అందులో భాగంగా విద్యార్థులను చైతన్యవంతం చేసి తద్వారా ప్రపంచాన్ని అవగాహన పరిచే దిశగా పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తొలుత రెడ్‌క్రాస్ సోసైటీ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో సోసైటీ స్టేట్ కోఆర్డినేటర్ బీవీఎస్ కుమార్, హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి తదితరులు ప్రసంగించారు. పీవోలు ఎన్.సాంబశివరావు, కల్మాబేగం, శ్రీనివాస్ తదితరులు నిర్వహించారు.

31/10/2024 | Vijayawada(Vijayawada West) | Page : 9
Source : https://epaper.sakshi.com/

## సామాజిక సేవలో అగ్రగామి రెడ్‌క్రాస్


మాట్లాడుతున్న ఫరిడా

**వన్‌టౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి):** సమాజంలో అత్యవసర సమయాల్లో సేవలందించే సంస్థల్లో రెడ్‌క్రాస్ అగ్రగామిగా కొనసాగుతుందని సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీఈవో ఏకే ఫరిడా అన్నారు. కేబీఎన్ కళాశాల, రెడ్‌క్రాస్ సొసై టీ సంయుక్త ఆధ్వర్యంలో క్లైమే ట్ యాక్షన్ అవగాహన సదస్సు కాలేజీ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏకె ఫరిడా మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఒక అంతర్జాతీ య మానవతా ఉద్యమమన్నారు. విద్యార్థులను చైతన్యవంతులను చేసి, తద్వా రా ప్రపంచాన్ని అవగాహన పరిచే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తొలుత రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్‌కు నివాళులర్పించారు. సొసైటీ స్టేట్ కో-ఆర్డినేటర్ బి.వి.ఎస్.కుమార్, హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, పి.ఓలు ఎన్.సాంబశివరావు, బేగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.